



ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

email : lakshyam2013@gmail.com

ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా






ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 180 బుధవారం 06-08-2025 పేజీలు : 8 వెల :3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## దిగ్విజయంగా 2025 హజ్ యాత్ర పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రికి కృత్ఞతలు



- షేక్ హసన్ భాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్

**అమరావతి, ఆగస్టు 5 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** 2026 హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు. సోమవారం వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా మరియు సభ్యులు కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఆ విజ్ఞాపన పత్రంలో తెలియజేసిన అంశాలు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం విడుదల చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. దానికి సంబంధించిన

మిగితా 2లో

## గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనున్న ఏపీ

- రేపు నోవాటెల్ హోటల్లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి నారా లోకేష్
- స్కిల్లింగ్ డ్రైవ్లో భాగస్వామ్యం కానున్న 250కు పైగా పరిశ్రమల ప్రతినిధులు



**అమరావతి, ఆగస్టు 5 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హొటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహించడం జరుగుతోంది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ

మిగితా 2లో

# చిన్న ఆసరా... పెద్ద అండ







- సంక్షేమంతో పాటు.. సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- స్వచ్ఛందంగా వచ్చిన వాళ్లే మార్గదర్శులు
- మార్గదర్శిగా మారిన అవనిగడ్డ పారిశుద్ధ్య కార్మికురాలు హేమలతను ప్రశంసించిన సీఎం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- జీరో పావర్టీ 2029 నాటికి సాకారం - అదే మొదటి అడుగు
- ఆగస్టు 19 నుంచి పీ4 అమలు

**అమరావతి, ఆగస్టు 5 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ-పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.. ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం.**

సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటుంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే...**

"బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే

మిగతా 2లో

## ఎరువుల సరఫరా పెరిగేలా ప్రణాళిక రూపొందించాలి

- సొసైటీలు, మార్క్ ఫెడ్ లకు ఎరువుల సరఫరా ఆలస్యం అవ్వకూడదు
- వ్యవసాయ అధికారులను ఆదేశించిన వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఎరువుల కోసం సహకార సంస్థల వైపే రైతులు మొగ్గు చూపుతున్నారు
- పని కట్టుకుని కూటమి ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తుందని మండిపాటు
- రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల వినియోగంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా



**లక్ష్యం ప్రధాన ప్రతినిధి - అమరావతి/ విజయవాడ :** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని, కొరత సంభవించే అవకాశం ఉంటే ముందుగానే గ్రహించి ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ

మిగితా 2లో



2లో

## కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

- భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్

## అమరావతి నిర్మాణ పనుల్లో పుంజుకున్న వేగం

- వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల కోసం 4 వేల ఇళ్లు పూర్తి
- కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా ముందుకెళ్తున్నాం
- అమరావతి రైతుల కౌలు 900 మందికి మాత్రమే వివిధ కారణాలతో పెండింగ్లో ఉంది
- ఎవరెన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం
- నిర్మాణ పనుల పరిశీలన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ



**అమరావతి, ఆగస్టు 5 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి):** ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతిని మూడేళ్ల లో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అసలు అమరావతి లో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సూచించారు. రాజధాని నిర్మాణపనులనుమంత్రి నారాయణక్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాఖమూరు

మిగితా 2లో

## మరో 11 మంది వైద్యులు, నర్సుల పై విచారణకు ఆదేశం

- పర్యవేక్షణా రాహిత్యం, ఆడిట్ రిపోర్టుల పట్ల నిర్లక్ష్యం ప్రధాన ఆరోపణలు
- మందుల స్టాక్ రిజిస్టర్, రోగులకు భోజన సరఫరాల్లో అవకతవకలు
- 2020 లో గుడివాడ ఏరియా ఆసుపత్రి లో నిర్వాకాలపై ఏసిబి నివేదిక విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్



**అమరావతి, ఆగస్టు 5 (లక్ష్యం ప్రధాన ప్రతి నిధి) :** బాధ్యతా రాహిత్యం, అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై మరో 11 మంది వైద్యులు, నర్సులపై తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టెందుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. 2020లో

మిగితా 2లో

## మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ

- ఆస్తుల రక్షణ, అభివృద్ధికి చర్యలు
- హజ్ యాత్రికుల కోటా పూర్తి అయ్యేలా చూడాలి
- మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం



# అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలి

**- తహసిల్దార్ షేక్ హుస్సేన్‌కు విజ్ఞాపన పత్రం అందజేసిన జర్నలిస్టులు**

**- ఏపీయుడబ్ల్యుజే జిల్లా కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ - స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు షేక్ మస్తాన్ వలి**




**చిలకలూరిపేట ఆగస్టు 05(లక్ష్యం న్యూస్) :** ఏపీయుడబ్ల్యుజే డిమాండ్స్ డే లో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు పిలుపు మేరకు జిల్లా కమిటీ ఇచ్చిన ఆదేశాలతో చిలకలూరిపేటలో ఏపీయుడబ్ల్యుజే చిలకలూరిపేట శాఖ ప్రెస్ క్లబ్ తరఫున తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి నూతనంగా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని, ఇంటి నివేసన స్థలాలు కేటాయించాలని,భీమా సౌకర్యం కల్పించాలని జర్నలిస్టుల కోరికలను వెంటనే అమలుపరిచేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యుజే జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అశోక్ కుమార్ ,స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు షేక్ మస్తాన్ వలి, మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనేతీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ షేక్ దరియా వలి, మేడూరి ఆంజనేయులు, కొచ్చర్ల చందు,నాదెండ్ల సుందర బాబు, సాతులూరి బెంజిమెన్, అమ్మనబ్రోలు శివ నారాయణ, కొండపాటి రమేష్,షేక్ సిద్ధిక్,యాసం రవి కిరణ్ , నరసింహుల శ్రీకాంత్, రావిపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి పట్టణం టిడ్కోలో ఎల్‌వోసీ చెక్కు అందజేత



**మంగళగిరి ఆగస్టు 05(లక్ష్యం న్యూస్) :** మంగళగిరి టౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న శిరందాసు రాజ్యలక్ష్మికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీ చెక్కును మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు మంగళవారం బాధితురాలికి అందజేశారు. మంగళగిరి పట్టణం టిడ్కోకు చెందిన రాజ్యలక్ష్మి తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 75 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) పత్రాన్ని టీడీపీ నాయకులు ఇంటికి వెళ్లి అందజేశారు. సీఎం సహాయనిధి నుంచి వైద్య ఖర్చులకు నగదు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. భాదితురాలికి ఎల్‌వోసీ ని అందజేసిన వారిలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మావతి, మంగళగిరి నియోజకవర్గ ఐటీడీపి కో ఆర్డినేటర్ అబ్దుల్ కరీమ్,టీడీపీ నాయకులు కొల్లి శ్రీనివాస రావు, తాటి మల్లికార్జున రావు, కేసనం సాయి భావన, పందిరి శ్రీ కన్య తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్

**- డీజీపీ హరీష్ కుమార్**



**మంగళగిరి ఆగస్టు 05(లక్ష్యం న్యూస్) :** ఏపీలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు రాష్ట్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ నెల 10 వరకు డ్రంకెన్ డ్రైవ్, 11 నుంచి 17 వరకు హై స్పీడ్, 18 నుంచి 24 వరకు హెల్మెట్ లేకుండా చేసే ప్రయాణాలపై డ్రైవ్లు చేపడతామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి 31 వరకు బ్లాక్ స్పాట్లను గుర్తించేందుకు డ్రైవ్ చేపట్టనున్నారు.

# మంత్రి లోకేష్ చొరవతో మూడు దశాబ్దాల కలకు సాకారం

**- ఏడాదిలోగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి**

**- ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు**



**మంగళగిరి ఆగస్టు 05 ( నేటి తెలుగు పత్రిక ప్రతినిధి) :** మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మూడు దశాబ్దాల నాటి నియోజకవర్గ పేద ప్రజల కల సాకారం కానుందని, ఏడాదిలోగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన చినకాకాని క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సుమారు రూ.139 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ఇటీవల వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారని, ఆనాటి నుంచి నిర్మాణ పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేసి ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను ఉపసంహరించుకోవాలి

- వామపక్ష నేతల ఆగ్రహం
- మంగళగిరి ఏడీఈ కార్యాలయం వద్ద వామపక్ష నేతల ధర్నా
- స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు నిరసన, ధర్నా కార్యక్రమాలు కొనసాగుతాయని తేల్చి చెప్పిన నాయకులు



**మంగళగిరి ఆగస్టు 06(లక్ష్యం న్యూస్) :** విద్యుత్ ఛార్జీల పెంపు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాలకు వ్యతిరేకంగా వామపక్షాలు రోడ్డెక్కాయి. ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయాలతో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సందర్భంగా నాయకులు మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ, అదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం మంగళగిరి పట్టణంలోని గండాలయ పేట లో గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు.

అనంతరం విద్యుత్ కార్యాలయం వద్ద ఏడిఈ జి సురేష్ బాబుకు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని, బిగించడం నిలిపివేయాలని కోరుతూ విద్యుత్ వినియోగదారుల నుంచి అర్జీల రూపంలో సంతకాల సేకరించి ఏడిఈ కి అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్ని తిరుపతయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పెరుగుతుందని, ఇప్పుడున్న సర్దుబాటు చార్జీలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం అదాని స్మార్ట్ మీటర్లను బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారని వారు మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వం లో ఆదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని, ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ బిల్లులను 9సార్లు పెంచిందని, ట్రూ అప్ చార్జీల భారాన్ని భారీగా వేసిందని, ప్రజా సంఘాలతో పాటు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు కూడా దీనికి వ్యతిరేకించారని వారు అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే సెల్ఫోన్ మాదిరిగా ముందుగా డబ్బు చెల్లించి రీచార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేకూర్చేలా కొత్త విద్యుత్ చట్టాన్ని తెచ్చి దాన్ని ఆమోదించి రాష్ట్రాలకు స్మార్ట్ మీటర్లను బిగించాలని ఒత్తిడి చేస్తున్నారని వారు మండిపడ్డారు. విద్యుత్ చార్జీల న పెంపుతో మధ్య తరగతి వ్యాపారవేత్తలు ఆర్థికంగా చితికిపోయారని, ఇప్పుడు విద్యుత్ స్మార్ట్ మీటర్లతో మరో ఆర్థిక భారం విద్యుత్ వినియోగదారులపై పడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం వేసిన విధంగా విద్యుత్ బారాలు వేయబోమని తగ్గిస్తామని చెప్పారని వారు అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మిత్రుడైన ఆదానికి లాభం చేకూర్చేలా విద్యుత్ సంస్కరణలను తమకు అనుకూలంగా మార్చుకుంటూ విద్యుత్ వినియోగదారులపై పెనుబారాలు వేస్తుందని వారు మండిపడ్డారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, బిగించడానికి వస్తే ఊరుకోవద్దని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, జొన్నాదుల భారతి, ఆకురాతి శ్రీనివాసరావు, జాలాది విజయేంద్ర రావు, పంతగాని మరియదాసు, జవ్వాది సాంబశివ రావు, గండికోట దుర్గారావు, జాలాది నవీన్, ఇంటూరి గోపిరాజు, పాలెం నాసరయ్య, ఉడత శ్రీనివాసరావు, బాపనపల్లి వెంకటేశ్వర రావు, బాపనపల్లి శ్రీనివాసరావు, రంగా, నందం చిన్న, గంజి శ్రీనివాసరావు, గంజి పట్టాభి, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిఐటియు మంగళగిరి మండల రూరల్ నాయకులు యు దుర్గారావు, మహిళా సంఘం నాయకురాలు బి కోటేశ్వరి, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎస్ గణేష్, ఎం చలపతిరావు, టి శ్రీరాములు, కే బుజ్జి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన ఎల్‌వోసీ చెక్కు అందజేత

**- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు**

**మంగళగిరి ఆగస్టు 05 ( లక్ష్యం న్యూస్) :** తాడేపల్లి: తాడేపల్లి పట్టణం 16వ వార్డుకు చెందిన మహమ్మద్ నసీమాకు మంత్రి నారా లోకేష్ చొరవత మంజూరైన రూ. 50 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) పత్రాన్ని టీడీపీ నాయకులు మంగళవారం అందజేశారు. నసీమా ఆర్థిక ఇబ్బందులతో మంత్రి నారా లోకేష్‌కు ఆర్జీ పెట్టుకోగా వెంటనే స్పందించిన ఆయన సీఎంఆర్ఎఫ్ అధికారులతో మాట్లాడి రూ. 50 వేల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. మంత్రి నారా లోకేష్‌కు నసీమా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం సంరక్షణకు పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. నియోజకవర్గంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దానబోయిన సుందరరావ్ యాదవ్, కళ్ళం బాపిరెడ్డి, కేళివెంకటేశ్వరరావు, అద్దంకి మురళి, పుల్లేపు భాస్కరరావు, కొర్రపాటి రమణ, పోటాబత్తిన శ్రీనివాస్, ఎస్.కె చాంద్ బాషా, తాడిబోయిన భాస్కర్, కే సాంబశివరావు, షేక్ నాగుర్ మీరా, కొర్రపాటి విజయ్, సైకం సాంబయ్య, కంభం సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు.



# వర్థిల్లాలి జర్నలిస్టుల ఐక్యత

**- మంజూరు చేయాలి అక్రిడేషన్ కార్డులు**

**- పొన్నూరు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎపియుడబ్ల్యుజె ప్రెస్ క్లబ్ సభ్యులు**

**పొన్నూరు ఆగస్టు 5 (లక్ష్యం న్యూస్) :** గుంటూరు జిల్లా పొన్నూరు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు పొన్నూరు పట్టణంలో మంగళవారం జర్నలిస్ట్ మిత్రులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలని, అక్రిడేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వర్ధిల్లాలి ఎపియుడబ్ల్యుజె, వర్ధిల్లాలి జర్నలిస్టుల ఐక్యత అంటూ నినాదాలు చేశారు. అనంతరం పొన్నూరు డిప్యూటీ తహసీల్దార్ దుర్గారావుకు ఎపియుడబ్ల్యుజె పొన్నూరు అధ్యక్షుడు ఎండిఎం. షరీఫ్, కార్యదర్శి జి.ఎల్. వరప్రసాద్ జర్నలిస్టు మిత్రులు వినతి పత్రాన్ని అందజేశారు.



# కనపర్రు జడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప విద్యాశాఖ అధికారి మహబూబ్ సుభాని





**నాదెండ్ల ఆగస్టు 5 (లక్ష్యం న్యూస్):** మండలంలోని కనపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నరసరావుపేట డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి షేక్ మహబూబ్ సుభాని ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడి వారికి స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. పాఠశాల మొత్తాన్ని పరిశీలించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి, మార్చి 2025 లో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను విశ్లేషిస్తూ సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం జరగబోవు పరీక్షలు నూటికి నూరు శాతం ఫలితాల సాధనె దేయంగా పెట్టుకోవాలన్నారు. దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు కొరకు అహర్నిశలు కృషి చేయాలని ఉద్బోధించారు. రేజింగ్ స్టార్ రూమ్ సందర్శించి మీరు చక్కగా చదువుకొని త్వరలో షైనింగ్ స్టార్ గా మారే ప్రయత్నం చేయాలని ఆశీర్వదించారు. అనంతరం మధ్యాహ్న భోజనాని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మీకు అర్థం కాని విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేలా మీరు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించండి...



**క్రోసూరు ఆగస్టు 4(లక్ష్యం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వేదికల ఆధ్వర్యంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా ట్రూ అప్ చార్జీల పేరుతో మోపుతున్న విద్యుత్ బారాలను ఆపివేయాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా క్రోసూరు ప్రజావేదిక ఆధ్వర్యంలో క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్ మరియు ఆమంచి భవన్ రోడ్డులో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా క్రోసూరు ప్రజా వేదిక కమిటీ సభ్యులు %జూ%.నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన ఈ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరల స్మార్ట్ మీటర్లను బిగించడానికి ఆమోదం తెలియచేయడం సరైన విధానం కాదని , ఈ మీటర్ బిగించుకుంటే ప్రతి వినియోగదాడి మీద 20 వేల రూపాయల వరకు భారం పడుతుందని , ప్రతినెల మన కరెంట్ బిల్లులో వసూలు చేస్తారని , కాబట్టి ఈ మీటర్లు బిగింపును ప్రజలే అడ్డుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక కమిటీ సభ్యులు తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేకూర్చే ఈ విద్యుత్ విధానాన్ని , కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ దాసోహం అవ్వడం వలన ప్రజలపై ఈ భారాలు మోపుతున్నారని అన్నారు. కొన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపే ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్నీ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు మాట్లాడలేని పరిస్థితి ఏర్పడిందని , ప్రజలే స్వచ్ఛందంగా వీటిని వ్యతిరేకించి అడ్డుకోవాలని అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**సమస్యలు పరిష్కారం కొరకు జర్నలిస్టులు ర్యాలీ**



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** జర్నలిస్టుల ఆరోగ్య కార్డుల రెన్యువల్, ప్రమాద బీమా పథకం పునరుద్ధరణ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక అపరిష్కృత సమస్యలకు పరిష్కారం కోరుతూ మంగళవారం మాచర్ల నియోజకవర్గ జర్నలిస్టులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్లేకార్డులు చేతబూని, నినాదాలు చేస్తూ స్థానిక సిటి కేబుల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపియుడబ్లూజె జర్నలిస్టు యూనియన్ నాయకులు విద్యాధరణి మురళి, గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపియుడబ్లూజెఎఫ్ నాయకులు ఉప్పుతోళ్ళ రమేష్, ప్రసాద్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం విలేకర్లందరికీ ఇవ్వాల్సిన అక్రిడేషన్లను కుదించిందని, వాటినే ప్రస్తుత ప్రభుత్వం పొడిగిస్తుందని, ప్రభుత్వం తక్షిణమే విలేకర్లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల భద్రత, ఆరోగ్య సదుపాయాలు ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని, హెల్త్ కార్డులు తక్షణమే రెన్యూవల్ చేయాలన్నారు. గతంలో అమల్కైన యాక్సిడెంట్ పాలసీని తిరిగి అమలు చేయాలన్నారు. జర్నలిస్టుల వాస్తవ సమస్యలకు ప్రభుత్వం స్పందించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ బత్తుల వాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల విలేకరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తెనాలి ఆగస్టు05(లక్ష్యం న్యూస్) :** స్థానిక గాంధీ నగర్‌లోని ప్రముఖ వ్యాపారస్తులు పెనుగొండ వెంకటేశ్వరరావు స్వగృహం లో పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) స్వీయ పర్యవేక్షణ లో సాలిగ్రామ మఠం ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం పెనుగొండ వెంకటేశ్వరరావు, ప్రమీలారాణి దంపతులచే సువర్ణ భారతి క్షేత్ర జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణికంఠ,డాక్టర్ శ్యామ్,డాక్టర్ వాణి, పొత్తూరు ఆదిలక్ష్మి, ముద్దా భక్తుని రమణయ్య, రావూరి సుబ్బారావు, గోపు రామకృష్ణ, తన్నీరు శ్రీనివాసరావు, రాజేశ్వర రావు, సాలి గ్రామం మఠం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 06 ఆగష్టు 2025

# జగన్ మద్యం స్కామ్.. బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది. : ప్రత్తిపాటి

- ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబుకి.. విషపూరిత మద్యంతో ప్రాణాలు తీసిన జగన్ మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలి : ప్రత్తిపాటి
- ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా వ్యాపారంచేసి కోట్లు దోచేసినవారు.. నిస్సిగ్గుగా అమాయకులమంటున్నారు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ఆగస్టు 5 (లక్ష్యం న్యూస్) :** నాణ్యమైన మద్యాన్ని తక్కువధరకు మాత్రమే రాష్ట్రంలో అమ్మాలని, ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని నిర్మొహమాటంగా చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రజలప్రాణాలు పోయినా పర్లేదు... వారితో విషపూరిత మద్యం తాగించి.. నా ఖజానా నింపండి అని తనపార్టీవారిని, అధికారుల్ని పీడించి రూ.3,700కోట్లు కొల్లగొట్టాడు జగన్ రెడ్డి. ఒకరిది ప్రజల హితం కోరే స్వభావమైతే.. మరొకరిది స్వార్థపూరిత నిరంకుశ విధానం. ఇద్దరి మధ్య ఉన్న బేధాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. మద్యం పాలసీ అంటే కేవలం ఆదాయంగా చూసే నాయకులకు భిన్నంగా చంద్రబాబు మద్యం పాలసీని అమలుచేస్తున్నారు. మద్యం పాలసీ అంటే కేవలం ప్రభుత్వానికి వచ్చే ఆదాయంగా మాత్రమే చూసే ముఖ్యమంత్రులకు భిన్నంగా చంద్రబాబు సెప్టెంబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని రాష్ట్రంలో అమలుచేయనుండటం నిజంగా గర్వించాల్సిన విషయం. జగన్ హయాంలో ఏపీ మద్యం ఆదాయం పొరుగురాష్ట్రాలకు వెళ్తే, ఇప్పుడు పొరుగు రాష్ట్రాల్లో మద్యం ఆదాయం తగ్గడం చంద్రబాబు మద్యం పాలసీలో ప్రవేశపెట్టిన సంస్కరణల ప్రభావమేనని చెప్పాలి. వైసీపీ ప్రభుత్వంలో 100 రూపాయలది ఉందా.. 200 ల సీసా ఉందా.. 300ల మందు ఉందా అనే అడిగే పరిస్థితి.. దానికో పేరు.. బ్రాండ్ .. నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ లేబుల్స్ ఏవీ ఉండవు.. కొత్త సీసాలో సరికొత్తగా తయారుచేసిన రంగురంగుల విషపు ద్రావణం మాత్రమే మద్యంగా ఉండేది. మరిప్పుడు.. మద్యపాన ప్రియులకు నచ్చిన బ్రాండ్స్..తక్కువ ధరల్లో .. ప్రధానమైన లిక్కర్ కంపెనీల నాణ్యమైన మద్యం మాత్రమే అమ్ముతున్నారు. అలాంటి దానిలో కూడా ఇంకా ఆల్కహాల్ శాతం తక్కువ ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నిన్నటి సమీక్షలో చెప్పడం..ప్రజలఆరోగ్యరక్షణపై ఆయనకున్న నిఖార్సైన నిబద్ధతకు నిదర్శనం.

**జగన్ మద్యం స్కామ్ బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది..**

జగన్ మద్యం స్కామ్... బోఫోర్స్ స్కామ్ కంటే ఘోరమైంది. నాడు బోఫోర్స్ యుద్ధవిమానాల కొనుగోలులో అవినీతికి పాల్పడినందున దేశ భద్రత.. ప్రజల రక్షణకు ఎలాగైతే కనిపించని ప్రమాదం వాటిల్లిందో.. అంతకు 100 రెట్ల ప్రభావం జగన్ మద్యం స్కామ్ వల్ల రాష్ట్రప్రజానీకం అనుభవించింది.. నేటికీ అనుభవిస్తోంది. ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా పెట్టి వైసీపీ ప్రభుత్వం యథేచ్ఛగా విషపూరిత మద్యం అమ్మకాలు సాగించింది. బలహీనులైన మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడి వైసీపీనేతలు వేలకోట్లు కొల్లగొట్టారు. అటువంటి వారి పాపాల భారాన్ని నేడు రాష్ట్రంలోని జైళ్లుకూడా మోయలేని పరిస్థితి.

**జగన్ ముఖ్యమంత్రిగా ఉండటమే అన్ని అనర్థాలు..ఆకృత్యాలకు కారణం**

క్రిమినల్ మనస్తత్వమున్న జగన్ .. ముఖ్యమంత్రి స్థానంలో ఉండటమే రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అనర్థాలు, ఆకృత్యాలకు కారణం. మద్యం సహా ఇసుక, ల్యాండ్, శాండ్.. సిలికా, క్వార్ట్జ్ ఆఖరికి మట్టి సహా ప్రకృతి సంపదను, ప్రజల.. ప్రభుత్వ ఆస్తుల్ని యథేచ్ఛగా దోచేసిన జగన్ ఆయన పార్టీనేతలు ఇప్పటికీ చింతచచ్చినా పులుపు చావలేదన్నట్టే మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కామే లేనట్టు.. మద్యం అమ్మకాల్లో తామే తప్పుచేయనట్టు.. తమకేమీ తెలియనట్టే బుకాయించడం గుండెలు తీసిన జగన్ బంట్లుకే సాధ్యం. చంద్రబాబు నిజంగా కక్షసాధింపులకు పాల్పడితే.. వైసీపీ నేతలు రోడ్లపైకి కాదు కదా..ఇళ్లలో కూడా ప్రశాంతంగా ఉండలేరు.. కీలెరిగి వాతపెట్టే కూటమిప్రభుత్వంలో తమ ఆటలు సాగవని..బలప్రదర్శనలు కుదవరని.. కుట్రరాజకీయాలు పనిచేయవని జగన్.. వైసీపీనేతలు గ్రహించాలి.

**తాము అమాయకులమనే నోళ్లన్నీ జైలుగోడల్లో మూతపడతాయి**

మద్యం కుంభకోణం గుట్టుమట్లు బయటపడుతున్నా.. నిందితులు ఒక్కొక్కరు పట్టుబడుతున్నా.. ప్రజల రక్తాన్నిపీల్చి దోచి, దాచిన నోట్లకట్టలు కళ్లముందు కనిపిస్తున్నా... సిట్ విచారణలో రోజుకో కొత్త కుట్రకోణం వెలుగుచూస్తున్నా.. ఇంకా నిస్సిగ్గుగా తమకే పాపం తెలియదన్నట్టు మీడియాముందు వేషాలేస్తున్న వారితో పాటు, తాము అమాయకులం.. సచ్చీలురం.. తమపై పాలకులు కక్షసాధింపులకు పాల్పడుతున్నారంటున్న వైసీపీ నేతల మురికినోళ్లు, జైలుగోడల మధ్యకు చేరాక మూతపడతాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# అమ్మపాలు అమృతతుల్యం




**తెనాలి ఆగస్టు05(లక్ష్యం న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సుల్తానాబాద్, పినపాడు, మారీస్ పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వార్డు హెల్త్ సెక్రటరీస్ ఆశాకార్యకర్తలతో జరిగిన ఆశా డే కార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పాల్గొని, తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.1992వ సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారాన్ని తల్లిపాల వారోత్సవాలుగా జరుపుకుంటున్నామని , దీని యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలు యొక్క విశిష్టత, ప్రాధాన్యత తెలియజేయడమేనని చెప్పారు. తల్లి తన పాలను బిడ్డకు ఇచ్చుటవలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్,గర్భాశయక్యాన్సర్, రక్తపోటు, డయాబెటిస్ రకాలు రాకుండా ఉండటానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.తల్లిపాలలో టౌరైన్ ఉండటం వలన పిల్లల్లో తెలివితేటలు ఐ క్యు ఉంటాయని తల్లిపాలలో లాక్టోస్ ఉండటం వలన బిడ్డ యొక్క అరుగుదలకు తగినట్లుగా ఉంటాయని,వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.తల్లి కాన్పు అయిన మొదటి గంటలోపే బిడ్డకు తల్లి, తన పాలను తప్పనిసరిగా ఇవ్వాలని, ఈ పాలు పసుపు రంగులో ఉండుట వలన లిక్విడ్ గోల్డ్ అని కూడా అంటారని తెలిపారు. దీనిలో అత్యధిక వ్యాధి నిరోధక శక్తిని కలిగించే గుణాన్ని కలిగి ఉంటాయి అని తెలిపారు. తల్లి పాలుబిడ్డకు మొదటి టీకా కనుక ప్రతి తల్లి తన బిడ్డకు పాలను ఇచ్చుట వలన బిడ్డకు కలిగే ఉపయోగాలు తెలుసుకోవాలని కోరారు. తదుపరి పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ యలవర్తి రాంబాబు మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున జాతీయ నులి పురుగుల నివారణదినోత్సవం కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, పాఠశాలలు మరియు కళాశాలలో 2 నుంచి 19 సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను ఆరోగ్య సిబ్బంది స్వయంగా వేస్తారని తెలిపారు. తల్లిదండ్రులు పాఠశాలల కళాశాల యజమాన్యం వారు దీనికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్.రమేష్, తెనాలి సహాయమలేరియాఅధికారి చిరసానిప్రభాకరరెడ్డి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్,ఆరోగ్య విస్తరణాధికారి అధికారి అందెబాల చంద్రమౌళి, సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, ఫైలేరియా సూపర్వైజర్ తిరువీధుల శివరామప్రసాద్, హెల్త్ విజిటర్ కంపా సరోజిని, తుళ్లూరు పద్మావతి, తాడిబోయిన లక్ష్మణ బాబు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- ఏపీయుడబ్ల్యూజే మంగళగిరి ప్రతినిధుల విజ్ఞప్తి
- మంగళగిరి తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాల సమర్పణ



**మంగళగిరి ఆగస్టు05 (లక్ష్యం న్యూస్) :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) మంగళగిరి శాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కోరికల దినాన్ని పురస్కరించుకొని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, మంగళవారం వినతి పత్రాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత మంగళగిరి అంబేద్కర్ సెంటర్ నుండి ప్రదర్శనగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. డిప్యూటీ తహసిల్దార్ అంకారావుకు వినతి పత్రాన అందజేశారు. తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సీతారామయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇకపై పాత అక్రిడేషన్ ల గడువును పొడిగించకుండా జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ లో జర్నలిస్ట్ యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణమే పునరుద్ధరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయుల పింఛన్ పథకాన్ని ఏపీలోనూ అమలు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పథకాన్ని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దడంతోపాటు స్కీం అమలులో ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారానికి ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని నియమించాలని కోరారు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మంగళగిరి నియోజకవర్గ శాఖ అధ్యక్షులు జొన్న వెంకటేష్, కార్యదర్శి బత్తుల సాంబశివరావు (సాంబ), ఉపాధ్యక్షులు షేక్ సుభాని. సహాయ కార్యదర్శి మెడకాయల మస్తాన్ రావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తాడిబోయిన నాగేశ్వరరావు, సింహాద్రి శ్రీనివాసరెడ్డి, జిల్లా యూనియన్ నాయకులు కొండా అభిరామ్ కృష్ణారెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కటికల కమల్, కార్యవర్గ సభ్యులు చదలవాడ సాయి చంద్, రాయపూడి చిన్నబాబు, సందీప్, ప్రదీప్, యూనియన్ నాయకులు టి. రాంబాబు, వేముల రాంబాబు గండికోట దుర్గారావు, పల్లి ప్రకాష్ బాబు, గాజుల సురేష్, ఇంధనం నాగరాజు జర్నలిస్టులు సుబ్రహ్మణ్యం ఆరేపల్లి రాజు, అన్వర్ ఖాన్ సిరిబాబు. గండికోట సాయి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో ఆరోగ్యం ముద్దు అవగాహన సదస్సు



**తెనాలిఆగస్ట్ 05(లక్ష్యం న్యూస్) :** స్థానిక వి.ఎస్.ఆర్ అండ్ ఎన్.వి ఆర్ డిగ్రీ మరియు ఎన్. వి.ఆర్ ఇంజనీరింగ్ సంయుక్తంగా డ్రగ్స్ వద్దు బ్రో. పేరుతో. మత్తుపదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించింది. డ్రగ్స్ తీసుకోవడం వల్ల యువకుల యొక్క భవిష్యత్తు ఏ విధంగా దుర్భరమవుతుంది అనే దానిపై ఈగల్ మరియు పోలీసులు శాఖ వివరించింది. ఈ కార్యక్రమనికి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ షీలా అధ్యక్షత వహించారు. మాదక ద్రవ్యాల బారిన యువత పడకుండా వారిని ప్రొటెక్ట్ చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేకంగా ఈగల్ సంస్థను ఏర్పాటు చేసిందని ఈగల్ ఎస్పీ నగేష్ బాబు చెప్పారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు డ్రగ్స్ వాడితే అధోగతి వాడకపోతే పురోగతి అనే విధానాన్ని ఆయన విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.ఎస్ పి. ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడుకపై జరుగుతున్న సంఘటనల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ వాడినట్లుగా గుర్తిస్తే వెంటనే 197 నెంబర్ కు తెలియపరచాలని చెప్పారు. డ్రగ్స్ వద్దు బ్రో ఆరోగ్యం ముద్దు అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకునే బలహీనత ఏర్పడితే బంగారు భవిష్యత్తును పాడు చేసుకునే పరిస్థితులు ఉంటాయని చెప్పారు. తల్లిదండ్రులను తమ పిల్లలు చదువుకుని మంచి ఉద్యోగాలు పొందుతారనే లక్ష్యంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్న చదువు చెప్పిస్తున్నారని అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు డ్రగ్స్ కి అలవాటు పడకుండా దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు. అనంతరం అతిధులను ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో డిఎస్పి బి. జనార్ధన రావు,ఎన్ వి ఆర్ కళాశాల సి ఈ.ఓ. నన్నపనేని భాస్కర్ , డైరెక్టర్ నన్నపనేని భాగ్యలక్ష్మి , ఎన్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వి బి ఎస్ అజయ్, ఎన్సిసి ఆఫీసర్ కె. అశోక్, కళాశాలల టీచింగ్, నాన్-టీచింగ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమర్చిన స్మార్ట్ మీటర్లను తొలగించాలి




**కొల్లిపర ఆగస్ట్05(లక్ష్యం న్యూస్) :** మా ఇంటికి పొలానికి స్మార్ట్ మేటర్ బిగించవద్దు. బిగించిను స్మార్ట్ మేటర్ తొలగించాలని కోరుతూ మంగళవారం కొల్లిపర మండల మున్నంగి గ్రామంలో రైతులు ధర్నా చేసి సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. గతంలో మీటర్లు స్థానంలో కొత్త మీటర్లు ఏర్పాటు చేసినప్పుడు ప్రభుత్వమే ఉచితంగా బిగించిందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం స్మార్ట్ మేటర్లు బిగించేట్లయితే తొమ్మిది వేల నుంచి 18 వేల రూపాయలు వినియోగదారుడు చెల్లించే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అంతేకాక ఉదయం ఒక రేటు సాయంత్రం ఒక రేటు వర్షాకాలం ఒక ధర, ఎండాకాలం ఒక ధర నిర్ణయం చట్టం వినియోగదారుల్ని ఇబ్బంది పెట్టడానికని పేర్కొన్నారు. బాగున్న మీటర్లు తొలగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాలని ఆయన కోరారు. స్మార్ట్ మీటర్ల కారణంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఉండదని ఇన్నాళ్లు ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అందుతుందని భవిష్యత్తులో ఇది రద్దు అవుతుందని తెలిపారు. అదాని కంపెనీకి మేలు చేసింది కే విద్యుత్తు వినియోగదారులు జేబులు ఖాళీయేట్లు చేస్తున్నారని ఆయన తెలిపారు. సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొమ్మారెడ్డి రంగారెడ్డి, ఆరిగ బోస్ రెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కుళాయిలను ప్రారంభించిన తహశీల్దార్ గోపాలకృష్ణ




**తెనాలి ఆగస్టు 05 (లక్ష్యం న్యూస్) :** సమాజసేవలో ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్న సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ, వాసవి క్లబ్ సభ్యులు అభినందనీయులని మండల తహశీల్దార్ కే.వి. గోపాలకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మహేంద్రదేవ్ కాలనీలో పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు త్రాగునీటికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి నూతనంగా పైప్ లైన్ ను,టాపులను,నీరు వృథా కాకుండా ఏర్పాటుచేసిన షింకులను తహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ,వాసవి క్లబ్ తెనాలి ఆధ్వర్యంలో విద్యార్థుల అవసరాలనుగుర్తించి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడం, ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తహశీల్దార్ గోపాలకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి సుధాకర్, ఆలపాటి కామేశ్వరరావు,డి. సత్యనారాయణ, ఏ.వి. సాంబశివరావు, ఓ. మార్కండేయులు, రామకృష్ణారెడ్డి, మణికాంత్, హకీమ్ జానీ, ఆలపాటి శివకుమార్, వెచ్చా నాగరాజురావు, మాడ సుబ్బారావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ల సమస్యలు ను పరిష్కరిస్తాం.... మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి



**లక్ష్యం న్యూస్ ప్రతినిధి ఒంగోలు..** జర్నలిస్ట్ ల సమస్యలు ను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి నీ కలిసి వినపత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ.అర్హులైన జర్నలిస్ట్లకు త్వరలోనే అక్రెడిటేషన్లు ఇస్తామని తెలిపారు. అక్రెడిటేషన్ ల వ్యవహారం పై ప్రభుత్వం సబ్ కమిటి వేసిందన్నారు.. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం అయిందన్నారు.. ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని మంత్రి స్వామి ఏపీయూ డబ్ల్యు జె నాయకులకు స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు రాష్ట్ర కార్యదర్శి ఏ సురేష్ జిల్లా కార్యదర్శి డి కనకయ్య ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు బి వెంకట్రావు ఐజేయు కౌన్సిల్ నెంబర్ కే శ్రీనివాసరావు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మారెళ్ళ మురళి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఇఫ్తాకర్ బాషా జిల్లా నాయకులుపగడాల శ్రీనివాసరావు, కోటిరెడ్డి, విజయ్, సామ్నా నాయకులు బండి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మమూరు కాల్వలో తూటాకు తొలగింపు

- మంత్రి నారా లోకేష్‌కు రైతన్నల కృతజ్ఞతలు





**మంగళగిరి ఆగస్టు 05( లక్ష్యం న్యూస్) దుగ్గిరాల :** మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని దుగ్గిరాల కొమ్మ మూరు కాల్వలో పేరుకుపోయిన తూటా కును మంగళవారం తొలగించారు. ఇదెక్కడి తూడు...వదలదు చూడు... పేరుతో సోమవారం ఓ దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో స్పందించిన నియోజ కవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కొమ్మమూరు కాల్వలో పేరుకుపో యిన తూటాకును తొలగించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం రైలుపేట కాలి వంతెన వద్ద ఆగిపోయి నీటి ప్రవాహానికి ఇబ్బందిగా మారిన తూటాకును తొలగించి నీటి ప్రవాహాన్ని పునరుద్ధ రించారు. తూటాకు సమస్యను పరిష్కరించిన మంత్రి నారా లోకేష్ కు, అధికారులకు అన్నదాతలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగస్టు 17,18,తేదీలలో జరుగనున్న సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి:కంచర్ల కాశయ్య




**మంగళగిరి తాడేపల్లి ఆగస్టు 05( లక్ష్యం న్యూస్) :** గుంటూరు నగరంలో ఈ నెల 17 ,18 తేదీలలో జరగనున్న సిపిఐ గుంటూరు జిల్లా 26వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల పిలుపునిచ్చారు. తాడేపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో (నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, దేశ సంపదని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈనెల 17,18 తేదీలలో జరిగే సిపిఐ గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య,షేక్ బాషా, ప్రసాద్, కె. రాజు, చిన్నా, ఎం,డి అలీ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాట్ అవ్వాల్సిందే!





కొన్ని దుస్తులు, ఇంకొన్ని ఆభరణాలు, మరికొన్ని యాక్సెసరీస్.. చూడగానే ఫ్లాట్ అయిపోతాం. మనవే అనిపించుకునేదాకా కుదుటపడదు మనసు. కానీ ఎప్పుడూ మనమే ఫ్లాట్ అవ్వడం కాదు, మనకోసం ఫ్లాట్ అయిపోయే నగలూ ఉన్నాయి. అవే.. 'ఫ్లాట్ చెయిన్ నెక్లెస్'లు. విభిన్న పెండెంట్లు, రకరకాల డిజైన్లతో తయారవుతున్నాయీ కంఠాభరణాలు అందంగా ఉండటం, విభిన్నంగా కనిపించడం%ొా% కొత్త నగకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలు. ఈ రెండూ ఉంటేనే మహిళాబోర్డు పరీక్షలో మంచి మార్కులు పడతాయి ఆభరణానికి. అప్పుడే వాటి కరిక్యులమ్ వీటాకి బలం కూడా. మలి రౌండ్‌లో నెగ్గుకొచ్చి మార్కెట్ జోరును అందుకునే అవకాశమూ వాటికే. అచ్చంగా ఆ అర్హతలన్నీ ఉన్నాయి ఫ్లాట్ మెష్ చెయిన్ నెక్లెస్‌లకు. మెడను అలంకరించే గొలుసు పల్చగా, వెడల్పుగా ఉండటం ఇందులోని ప్రత్యేకత. అంటే సాధారణంగా మనం చూసే గొలుసుల్లా గుండ్రం గానో, డిజైన్లతో ఉబ్బెత్తుగానో కాకుండా.. చదరంగా ఉండటం వల్ల ఇవి ఫ్లాట్ నెక్లెస్‌లు అయ్యాయన్నమాట. పై మెడకు పెట్టుకునేలా చోకర్ తరహాతో పాటు, ఇంకాస్త కిందికి ధరించే నెక్లెస్‌లా కూడా రూపొందుతున్నాయి. సాదా చెయిన్‌కు పెద్ద పెండెంట్%ొా% దానికి సరిపోయే జుంకాలతో వచ్చేవి కొన్నయితే, గొలుసు మీద మామిడి పిందెలు, పువ్వుల్లాంటి బంగారు మోటిఫ్స్‌తో వచ్చేవి మరికొన్ని. లాకెట్లలో సంప్రదాయ డిజైన్లలో కనిపించే నెమళ్లూ, లక్ష్మీదేవి రూపుల్లాంటివీ ఉంటున్నాయి. బంగారంలో వజ్రాలు, రత్నాలు, ముత్యాలు పొదిగి చూడముచ్చటైన డిజైన్లలో దొరుకుతున్నాయి కూడా. చెయిన్ వెనుక హుక్ పెట్టుకునే భాగంలో డిజైన్లు వచ్చేలా ప్రత్యేకంగానూ తయారు చేస్తున్నారు. ఫ్లాట్ నెక్లెస్ మిమ్మల్నీ ఫ్లాట్ చేసిందా?

చిన్న వయసులోనే పెండ్లి. పెద్ద చదువు ఆలోచనకు బ్రేక్ పడింది. ఇల్లు, భర్త, పిల్లలే లోకంగా బతికింది. ఆరేండ్ల తర్వాత ఊపిరి పీల్చుకునే అవకాశం వచ్చింది. తిరిగి చదువు కొనసాగించింది. ప్రైవేటు టీచర్‌గా పిల్లలకు పాఠాలు బోధించింది. ట్యూటర్‌గానూ పనిచేసింది. అయినా, ఎదుగూ బొదుగూ లేని జీవితం. ఆదాయం విషయంలోనూ అంతులేని అసంతృప్తి. వ్యాపారం చేద్దామన్నది ఒకప్పటి కల. కానీ ఆర్థిక పరిస్థితులు అడ్డొచ్చాయి. అన్ని తలుపులూ మూసుకుపోయి, అన్ని ఆశలూ ఆవిరైపోయి.. తన ఉనికే ప్రశ్నార్థకమైందని బాధపడుతున్న సమయంలో 'దళిత బంధు' కాంతిరేఖలా కనిపించింది. 'వీ హబ్' ఆమెను పారిశ్రామిక వేత్తగా నిలబెట్టింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన నీరేటి మౌనిక విజయ ప్రస్థానమిది. %కొన్ని జీవితాల్లో సినిమాలను తలపించే మలుపులు ఉంటాయి. స్ఫూర్తి కథనాలను గుర్తుకుతెచ్చే విజయాలూఉంటాయి. తనకంటూ ఓ రోజు వస్తుందనీ, దర్జాగా వ్యాపారం చేసుకుంటాననీ నీరేటి మౌనిక కలలో కూడా ఊహించి ఉండదు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని సింగాపూర్ తన స్వగ్రామం. చిన్నతనంలోనే పెండ్లయింది. అప్పటికి తను ఇంటర్ చదువుతున్నది. ఆ తర్వాత, డిగ్రీ చేయాలనీ, వీలైతే ఎంబీయే పట్టా అందుకోవాలనీ ఆమె స్వప్నం. కానీ, వివాహంతో ఆమె కలల రెక్కలు తాత్కాలికంగా తెగిపోయాయి.

## కొంగొత్త జీవితం..

కొంతకాలానికి పరిస్థితులు సర్దుకున్నాయి. చిన్నప్పటి నుంచీ చదువుపై ఉన్న ఆసక్తితో తిరిగి చదువు కొనసాగించింది. డిగ్రీ పూర్తి చేసింది. భర్త చిరుద్యోగి. ఇద్దరు పిల్లలు. కుటుంబానికి ఆసరాగా కొంతకాలం ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేసింది. ప్రతినిత్యం గంటల తరబడి నిలుచునే పాఠాలు చెప్పడం వల్ల వెన్నునొప్పి, సయాటికా వంటి సమస్యలు తలెత్తాయి. దీంతో టీచర్ ఉద్యోగాన్ని వదిలేసింది. ఇంట్లోనే ట్యూషన్స్ చెప్పింది. ఈ ఆదాయమూ అంతంత మాత్రమే. మనసులో ఏదో వెలితి. సొంతంగా ఏదైనా వ్యాపారం చేద్దామంటే పెట్టుబడి పెట్టే స్తోమత లేదు. ఈ పరిస్థితుల్లో 'దళిత బంధు' పథకం మౌనికకు బాసటగా నిలిచింది.

**'వీ హబ్' మార్గనిర్దేశంలో..** ఎంతోమంది గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన 'వీ హబ్' వేదిక.. దళితబంధు లబ్ధిదారులకూ మార్గనిర్దేశం చేసింది. దళితబంధుకు ఎంపికైనవారిలో ఔత్సాహిక మహిళలను గుర్తించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది. ఇదే క్రమంలో మౌనికకూ 'వీ హబ్' తోడ్పాటు అందించింది. ఏ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనే విషయంలో మౌనిక తర్జనభర్జన పడింది. కిడ్స్‌వేర్ దుకాణం నడపాలని తొలుత భావించింది. ఆమె భర్తకు డ్రైవింగ్ తెలుసు. దీంతో ట్యాక్సీ కొనాలనే ఆలోచనా వచ్చింది. ఆ సమయంలోనే వీ హబ్ ఓరియంటేషన్ సెషన్‌కు హాజరైంది. అక్కడే తనకంటూ ఓ స్పష్టత వచ్చింది. వ్యాపారం ద్వారా కుటుంబ ఆదాయం పెరిగి తన కాళ్లమీద తాను నిలబడగలనని భావించింది. వ్యాపారం బాగా నడిస్తే.. ఎప్పుడైనా ట్యాక్సీ కొనుగోలు చేయవచ్చని భర్తకు నచ్చ జెప్పింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్ పెట్టుకోవాలని సంకల్పించింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీలో శిక్షణ కూడా తీసుకుంది. యూనిట్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, యంత్రాల కొనుగోలు, కొటేషన్ల ధ్రువీకరణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆమోదం, మార్కెటింగ్ తదితర అంశాల్లో 'వీ హబ్' ఆమెకు అండగా నిలబడింది. ప్రతిదశలోనూ నడిపించింది.

**నెరవేరిన 'కల'..** మౌనిక వ్యాపార స్వప్నాన్ని 'దళితబంధు' నెరవేర్చింది. ఆమె జీవితంలో కొత్త వెలుగులు తెచ్చింది. ఉపాధి కోసం మౌనిక కుటుంబం ఘట్‌కేసర్ ప్రాంతానికి వలస వచ్చి ఉంటున్నది. దీంతో ఈ ప్రాంతంలోనే కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్‌ను ఏర్పాటుచేసుకుని ఆత్మగౌరవంతో బతుకుతున్నది. ట్యూటర్‌గా ఉన్నరోజుల్లో కనాకష్టంగా నెలకు నాలుగువేలు సంపాదించిన చేతులతోనే.. వ్యాపారాన్ని ప్రారంభించిన నాటి నుంచే నెలకు రూ.10వేలకు పైగా ఆర్జిస్తున్నది. బతకడానికి గతంలో ఎన్నో కష్టాలు పడ్డామని, జీవితం ఇంత బాగుంటుందని కలలో కూడా అనుకోలేదని మౌనిక సంబురంగా చెబుతున్నది. ఇద్దరు అమ్మాయిలను బాగా చదివిస్తానని వివరించింది. త్వరలోనే వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకుంటానని వెల్లడించింది. అవును, ఒక విజయంతోనో, ఒక మలుపు దగ్గరో ఆగిపోవడం ఆంత్రప్రెన్యూర్స్ లక్షణం కాదు. ముమ్ముందుకు సాగుతూనే ఉండాలి.. మౌనికా పరుగెత్తాలిక!



# ఆరు గజాల అనుబంధం.. 6 యార్డ్స్ ప్లస్







కంచి పట్టు కట్టుకుంటే, పట్టుపురుగు జన్మ ధన్యం అవుతుంది. పోచంపల్లి చుడితే నూలుపోగుకు ప్రాణం లేచొస్తుంది. చందేరీలో అయితే చంద్రబింబమే. ఉప్పాడ కట్టుబడికి కుర్రకారు గుండెదడ పెరగడం ఖాయం. షిఫాన్‌లో ముస్తాబైతే నచ్చినవాడి ఎదలో పెను తుఫానే.కాకపోతే, ఆ అలంకరణ ఏ పెండ్లికో, పండగకో పరిమితం అవుతున్నది. కొత్తతరం అమ్మాయిలు.. ప్రత్యేక సందర్భాల్లోనూ చీరను దూరం పెడుతున్నారు. ఈ ధోరణి మృణాళిని శాస్త్రిని బాధపెట్టింది. ఆమె స్థాపించిన '6 యార్డ్స్ ప్లస్'.. చీరకట్టును యువతులకు దగ్గర చేస్తున్నది.నార చీర నుంచి పట్టు చీర వరకు దేని అందం దానిదే. ఎన్ని మాడ్రన్ డ్రెస్సులు వచ్చినా చీరకట్టుకు మించిన సోయగం లేదని తేలిపోయింది. కాకపోతే, చీరను సంప్రదాయ వేడుకలకే పరిమితం చేస్తున్నది నేటి తరం. దీంతో ఆ వైభవం మసకబారుతున్నది. చీర పట్ల ఉన్న అపోహలను, చీరకట్టు విషయంలో ఉన్న భయాలను పోగొట్టి.. గత వైభవం తీసుకురావాలన్నది '6 యార్డ్స్ ప్లస్' ఫౌండర్ మృణాళిని శాస్త్రి లక్ష్యం. వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చీరలను పరిచయం చేస్తూనే.. ఆరు గజాల చీరల సంస్కృతిని ఒక ఫ్యాషన్‌గా ప్రచారం చేస్తున్నారామె. మరోపక్క 'శారీ రివైవల్' ప్రణాళికతో పాతతరం చీరలకు కొత్త సొబగులు అద్ది భవిష్యత్ తరాలకు చేరవేసే ప్రయత్నం చేస్తున్నారు. మృణాళిని ఎంబీఏ చేశారు. కొంతకాలం ప్రభుత్వ సంస్థలు, ఎన్జీవోల తరఫున పని చేశారు. కానీ ఎక్కడో అసంతృప్తి. తన కల వేరు, చేస్తున్న కొలువు వేరు అనిపించింది. దీంతో తన అభిరుచినే కెరీర్‌గా ఎంచుకున్నారు. ఫ్యాబ్రిక్ రంగం వైపు అడుగులు వేశారు. %చిన్నతనంలో వేడుక ఏదైనా సరే, అమ్మ తనకు చీర చుట్టేసేది. దీంతో చీరతో పరిచయం, స్నేహం, బంధం.. అన్నీ కుదిరేశాయి. పెద్దయ్యాక కూడా ఆ ప్రేమ తగ్గలేదు. ఆఫీసుకు వెళ్లినప్పుడూ చీరలే కట్టేవారామె. ఆ మక్కువ కొద్దీ ఐదేండ్ల క్రితం.. '6 యార్డ్స్ ప్లస్' ప్రారంభించారు. పండుగ పబ్బాల వరకూ ఫర్వాలేదనిపించినా.. మిగతా సమయాల్లో చీరలు కాళ్లకు అడ్డుతగులుతాయని యువతుల భయం. కానీ అలవాటైతే చీరకట్టును మించిన సౌకర్యం లేదని భరోసా ఇస్తున్నారు మృణాళిని. 'కెరీర్ మహిళను హుందాగా చూపడంలో చీరల తర్వాతే.. ఏ దుస్తులైనా' అంటారామె.



**ట్రెండ్‌స్టైలిష్‌గా..** వైవిధ్యమైన చీరకట్టుతో అందరినీ ఆకట్టుకుంటారు మృణాళిని. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన చీరకట్టు ఉంటుంది. ఎవరి సంస్కృతికి తగినట్టు వారు చీరలు కట్టుకుంటారు. పొలం పనులకు వెళ్లేటప్పుడు ఒకలా, పూజల సమయంలో ఒకలా ధరిస్తారు. ఇవే కాదు, ఇంకా చాలా కట్టుబడులు ఉన్నాయి. వాటన్నిటిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు మృణాళిని. కుచ్చిళ్లు పెట్టుకోవడం తెలియని వారికి ప్రాథమిక పాఠాలు బోధిస్తారామె. క్షణాల్లో ముస్తాబు కావడానికి రెడీమేడ్ చీరలనూ రూపొందిస్తారు.

**'శారీ రివైవల్' ప్రోగ్రామ్**



చీర ఓ మధుర జ్ఞాపకం. బీరువాలో కొలువైన ఒక్కో చీరతో ఓ అనుభూతి ముడిపడి ఉంటుంది. దాని వెనుక ఏదో ఓ కథ ఉంటుంది. అవన్నీ భవిష్యత్ తరాలకు తెలిసేలా 'శారీ రివైవల్' ప్రోగ్రామ్ ప్రారంభించారు. పాత చీరల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు మృణాళిని. బంజారాహిల్స్ కమలాపురి కాలనీలోని '6 యార్డ్స్ ప్లస్' ఆవరణలో పాత చీరలను కొత్త డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు. అంతెందుకు.. గోవా 'కుందీ' చీరలు, సిద్ది పేట 'ముత్యంగడి' చీరలు పైకి నిరాడంబరంగా కనిపించినా రాజసాన్ని ప్రదర్శిస్తాయి. మార్కెట్‌లో అరుదుగా దొరికే ఈ చీరలకు కొత్త హంగులు అద్ది అందిస్తారామె. కాబట్టే ఆ చీరలు విదేశాలకూ వెళు_న్నాయి. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ విక్రయిస్తున్నారు. 'చీరకు ప్రాణంపోయడంలో ఎంతో మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. ఆ గొప్పతనం పిల్లలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనదే. అప్పుడే వాళ్లు చీరతో అనుబంధాన్ని పెంచుకోగలరు' అంటారు మృణాళిని. ఆమె ఆంత్రప్రెన్యూర్‌షిప్ కలలకు 'వీ హబ్' మద్దతు పలికింది. నెట్ వర్కింగ్ అందించింది. మార్కెటింగ్ మెళకువలు నేర్పింది. వ్యాపార విస్తరణకు దోహదపడింది. విజయానికి సాయపడింది.

# ఏక్‌దమ్ ఫిట్





ఆరోగ్యంగా ఉండాలంటే.. ఫిట్‌గా ఉండాలి. ఫిట్‌గా ఉండాలంటే.. బరువును అదుపులో ఉంచాలి. అయితే, అదనపు కొవ్వును వదిలించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదు. ఆ ప్రయత్నంలో ఉన్నవారికి శాస్త్రీయమైన మార్గాన్ని చూపుతున్నారు క్లినికల్ న్యూట్రిషనిస్ట్, మైండ్ అండ్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్.. దీపిక చలసాని. ఆమె నేతృత్వంలోని 'ఫిట్4లైఫ్ ఇండియా'ఊబకాయంపై యుద్ధం ప్రకటించింది. దీపిక చలసాని.. పుణెలో పుట్టి పెరిగారు. తమిళనాడు నీలగిరి జిల్లాలోని కోటగిరి బోర్డింగ్ స్కూల్‌లో చదివారు. సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఎంబీఏ పట్టా కూడా ఉంది. ఆ తర్వాత కార్పొరేట్ కెరీర్ మొదలైంది. మైక్రోసాఫ్ట్, విప్రో, గూగుల్ తదితర దిగ్గజ సంస్థలకు సేవలందించారు. ఆ సమయంలోనే పెండ్లయింది. ఇద్దరు పిల్లలు. కెరీర్‌లో చాలా పేరు సంపాదించారు. ఖ్యాతి వచ్చినా, డబ్బు పోగైనా.. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. తరచూ ప్రయాణాలు, తీరిక లేనంత ఒత్తిడి వల్ల రోగాలు చుట్టు ముట్టాయి. నాలుగు పదులు నిండకుండానే బీపీ, షుగర్ దాడి చేశాయి. నిస్సత్తువ ఆవహించింది. బరువు కూడా అధికమైంది. ఒక దశలో 95 కిలోలు దాటింది. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించొచ్చు. ఒంటినిండా రోగాలు ఉన్నప్పుడు, బీరువా నిండా డబ్బున్నా వృథా అని తెలుసుకున్నారు. ఉద్యోగానికి స్వస్తి పలికి.. బరువు తగ్గే మార్గాలు అన్వేషించారు. ఎంతోకొంత తగ్గినా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చేవి. ఏం చేయాలో అర్థమయ్యేది కాదు. 'ఇంత చదువు చదివి నా ఆరోగ్యాన్ని నేనే కాపాడుకోలేక పోతున్నానే?' అని బాధపడేవారు.

**సమాధానం కోసం..** దీపిక తండ్రి సుబ్బారావు కూడా ఊబకాయంతో బాధపడేవారు. కానీ పట్టుదలతో పాతిక కిలోలు వదిలించుకున్నారు. 'నేను మాత్రం తగ్గలేనా?' అనుకున్నారు దీపిక. 'బరువు తగ్గాలంటే ఏం చేయాలి?' అనే ప్రశ్నకు జవాబు వెతికారు. ఈ క్రమంలో కొత్త విషయం తెలిసింది. డైట్ కంట్రోల్ కంటే మైండ్ కంట్రోల్ ముఖ్యమని అర్థమైంది. మైండ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వివిధ కోర్సులు చేశారు. 'ఈటింగ్ థెరపీ' ప్రాక్టీస్ చేశారు. పళ్లెంలో పోషకాలకు స్థానం కల్పించారు. ఒక్కసారిగా భారీగా బరువు తగ్గడం కంటే.. మెల్లమెల్లగా తగ్గే పద్ధతినే ఎంచుకున్నారు. రెండు సంవత్సరాల్లో 95 కిలోల నుంచి 68 కిలోలకు వచ్చారు. బరువు తగ్గుతున్నప్పుడు బాడీలో డిటాక్సిఫికేషన్ మొదలవుతుంది. నీరసంగా అనిపిస్తుంది. ఫుడ్ ట్కస్టైల్ మారడం వల్ల తరచూ మూడ్ మారిపోతుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుంది. ఇష్టమైన రుచులకు దూరంగా ఉండటం కష్టంగానే ఉంటుంది. ఇవన్నీ అదుపు చేయడానికే.. మైండ్ కంట్రోల్ థెరపీని పరిచయం చేస్తారు దీపిక. మనసును గెలిస్తే, పొట్టను గెలవడం ఏమంత కష్టం కాదు. అలా మనసు కేంద్రంగా ఊబకాయంపై పోరాటం మొదలుపెట్టారు.

**సన్నిహితులతో మొదలై..** క్రమంగా 23 కిలోల బరువు తగ్గిన దీపికను చూసి బంధువులు, స్నేహితులు ఆశ్చర్యపోయారు. 'ఎలా సాధ్యమైంది?' అని అడిగారు. దీంతో దీపిక తాను అనుసరించిన వెయిట్ మేనేజ్‌మెంట్ సూత్రాలను వారికీ పరిచయం చేశారు.

చాలామందిలో మంచి ఫలితాలు కనిపించాయి. దీంతో బరువు తగ్గాలనుకునే వారికోసం 'ఫిట్4లైఫ్ ఇండియా' పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశారు దీపిక. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ ప్రారంభించారు. అంతలోనే కరోనా రావడంతో ఆన్‌లైన్‌కే పరిమితం చేశారు. అక్కడితో ఆగకుండా.. విదేశాలకు వెళ్లి అధునాతన పద్ధతులు అధ్యయనం చేశారు. ఇప్పుడు ఐదు ఖండాల్లో ఫిట్4లైఫ్ ఇండియా సేవలందిస్తున్నది. దేశ మంతటా ఫిట్4లైఫ్‌కు క్లయింట్లు ఉన్నారు. 'బరువు తగ్గడం వల్ల శరీరమే కాదు, మనసూ తేలికపడుతుంది. వృద్ధాప్య లక్షణాలు దూరం అవుతాయి. నా దృష్టిలో ఇదొక సామాజిక వ్యాపారం. ఊబకాయంపై యుద్ధం. అధిక బరువుపై పోరాటం' అంటారు దీపిక.

**తగ్గాలంటే..** ఆహారపు అలవాట్ల విషయంలో క్రమశిక్షణ తప్పితే.. వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది.

ఒక్కొక్కరి శరీరతత్వం ఒక్కోలా ఉంటుంది. శరీర వ్యవస్థను, జీర్ణశక్తిని బట్టి డైట్ నిర్ణయించుకోవాలి. మేం ఇచ్చే ఫుడ్ వాళ్ల మైండ్‌సెట్‌కి సూట్ అవుతుందా లేదా అన్నదీ పరిశీలిస్తాం. ఫ్యామిలీ ఫుడ్ హిస్టరీని బట్టి ఆహార అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసి.. బరువుకు, వయసుకు తగినట్టు ప్రొటీన్లు అందిస్తాం.

# రంగుల రాజ్యం!

ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. మళ్లీ ప్రకృతి వైపు, సహజత్వం వైపు అడుగులేస్తే ఎంత బాగుంటుందో వివరిస్తున్నారు మాన్య చేరబుద్ధి. నేచురల్ డైయింగ్ కాన్సెప్ట్‌తో సహజ సిద్ధమైన రంగులను పరిచయం చేస్తున్నారామె.ఇష్టమైన షర్ట్ మీద కాఫీ మరక పడితే మనసు విలవిల్లాడుతుంది. ఖరీదైన పట్టుచీరకు మొండి మరక అంటుకుంటే గుండె జారి గల్లంతైపోతుంది. అదేదో సబ్బుల కంపెనీ ప్రకటనలో చెప్పినట్టు మరక మంచిదే అంటున్నది మాన్య. కాకపోతే అది సహజంగా తయారు చేసుకున్నది అయితే చాలంటుంది. సహజ పద్ధతుల్లో దుస్తుల మీద రంగుల అద్దకం గురించి అధ్యయనం చేసిందామె. ఎంతో మందికి ఆన్‌లైన్‌లో నేచురల్ డైయింగ్ గురించి అవగాహన కల్పిస్తున్నది మాన్య చేరబుద్ధి.నేచురల్ డైయింగ్ కొత్తగా వచ్చిందేం కాదు. పురాతన కాలం నుంచీ ఉన్నదే. బట్టలు రంగురంగుల్లో ఆకర్షణీయంగా కనిపించేందుకు పూలు, ఆకులు, సుగంధ ద్రవ్యాల నుంచి తీసిన వర్ణాలను వాడేవారు. సింథటిక్ డైయింగ్ పెరిగిన తర్వాత ఈ ప్రక్రియ క్రమంగా కనుమరుగు అవుతున్నది. చాలామంది పిల్లలకు రంగులు ఎక్కడి నుంచి వస్తాయో కూడా తెలియదు. ఎక్కడో పరిశ్రమల్లో తయారు చేస్తారనే అనుకుంటారు. కానీ, 'ప్రకృతి మనకు తీరొక్క రంగులను బహుమతిగా ఇచ్చింది. రంగులు కూడా ఒక రకమైన ఔషధమే' అంటారు మాన్య.



ఈ సహజ వర్ణాలను పసుపు, ఉల్లిపొట్టు, దానిమ్మ తొక్కలు, రకరకాల పూలు, మోదుగు ఆకులు, పోకలు, టీ పొడి, కాఫీ పొడి, మంజిష్ట, పత్తిముగం వంటి వాటితో తయారు చేసుకుని.. వస్త్రాలపై నైపుణ్యంతో అద్దుతుంది మాన్య.సహజ సిద్ధమైన రంగుల తయారీకి ప్రత్యేక పద్ధతులు ఉంటాయి. ముందు మనకు కావాల్సిన రంగు దేని నుంచి వస్తుందో గుర్తించాలి. తర్వాత ఆ పదార్థాన్ని వేడినీళ్లలో 40 నిమిషాల పాటు మరగబెట్టాలి. అప్పుడే, అందులోని రంగు నీటిలోకి దిగుతుంది. డై వేసే ముందు బట్టలను పటిక నీళ్లలో నానబెట్టాలి. తర్వాత నీడలో ఆరేయాలి. అయితే, మనం డై వేయాలనుకున్న ఫ్యాబ్రిక్ కాటన్‌ది అయితేనే రంగు బాగా అంటుకుంటుంది. పసుపు, సుగంధ ద్రవ్యాలు, పూల రంగులు అద్దకం చేసిన వస్త్రాలను నిత్యం ధరించడం వల్ల అందులోని ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి. చెమట వాసనను అడ్డుకుంటాయి.




**ఆయుర్ వస్త్రం..** ఇప్పటి వరకు మాన్య ఐదువేల మందికి సహజ వర్ణాల తయారీ పద్ధతిని నేర్పింది. అందులో ఓ యాభైమంది నేచురల్ డైయింగ్ బిజినెస్ కూడా స్టార్ట్ చేశారు. నేచురల్ డైయింగ్ పుట్టిందే భారతదేశంలో. మనకు ఆయుర్వేదం మాత్రమే తెలుసు. 'ఆయుర్ వస్త్ర' అనే అంతే ప్రాచీన శాస్త్రం కూడా ఒకటి ఉందన్న సంగతే మరిచిపోయాం. ఈ విషయాలు అందరికీ తెలిసేలా సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, క్లాసులు నిర్వహిస్తున్నది మాన్య. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన మాన్యకు చిన్నప్పటి నుంచీ కళలు, ప్రకృతి అంటే ఇష్టం. ఆ మక్కువతోనే చిన్నప్పటి నుంచీ ఆకులు, పూలను గమనించేది.

ప్రజా చైతన్యమే..
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 06 ఆగస్టు 2025

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా

చీరాల,ఆగష్టు 5( లక్ష్యం న్యూస్ ) : స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల సొమ్మును ప్రభుత్వం దోపిడీ చేసి కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని వామ పక్ష పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ బాబురావు పిలుపునిచ్చారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని, ట్రూ ఆఫ్ చార్జీలు, సేకి ఒప్పందాలు రద్దు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక విద్యుత్ డిఈ కార్యాలయం ముందు వామపక్ష పార్టీ లు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు పగలగొట్టండి అంటూ రాష్ట్ర మంత్రి లోకేష్ ఆనాడు ప్రజలకు పిలుపునిచ్చారని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేగంగా ప్రజా ఆమోదం లేకుండా ఎలాంటి నిర్ణయాలు చేయకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తుందన్నారు. అంతేకాకుండా విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జర్ రద్దు చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని కొనసాగించడంతో పాటు అదనంగా ట్రూ అప్ చార్జీల మరో భారానికి సిద్ధం అయిందన్నారు. స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం ఎలక్ట్రికల్ ఏడిఇ బట్టా హరి ప్రసాద్ కు స్మార్ట్ మీటర్ల సమస్యలపై వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రజలకు సమస్యలు వస్తున్నాయని అపోహతో నిరసన ధర్నా నిర్వహిస్తున్నారని తాము బిగించిన స్మార్ట్ మీటర్లు అంతా సవ్యంగా ఉంటూ వినియోగదారులపై ఎలాంటి భారం పడటం లేదన్నారు.ఏడిఈ సమాధానానికి వామపక్ష ప్రజా సంఘ నాయకుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అబద్దాలు చెప్పి విద్యుత్ అధికారులు అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అసలు వినియోగదారుల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లను ఎలా




బిగిస్తారు అని ప్రశ్నించారు.ఉచితంగా బిగిస్తున్నామన్న పేరుతో తర్వాత ప్రజల పై భారాలు మోపుతారన్నారు. విద్యుత్ బిల్లులో లోపాలు ఉన్నాయని చార్జీలు పెరుగుతున్నాయని సాక్షాత్తు మంత్రి ఎంక్వయిరీ వేసినప్పటికీ చీరాల విద్యుత్ అధికారులు అంతా సవ్యంగా ఉన్నాయని చెప్పటం హాస్యాస్పదమని ఇలాంటి అబద్ధపు మాటలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఇప్పటికైనా ప్రజల వాస్తవాలు తెలుసుకొని స్మార్ట్ మీటర్ లను వ్యతిరేకించి మీటర్లు బిగించేందుకు వస్తున్న విద్యుత్ అధికారులను తిప్పి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ ఊటుకూరు వెంకటేస్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్,సీఐటీయూ నాయకులు ఎమ్ వసంతరావు,డి వై ఎఫ్ ఐ నాయకులు వి భగవాన్ దాస్, పి. కిరణ్,బలహీన వర్గాల సమైక్య నాయకులు గోసాల ఆశీర్వాదం, చేనేత జన సమైక్య నాయకులు మాచర్ల మోహన్ రావు, ఎరుకుల కుల పోరాట సంఘం నాయకులు మోహన్ కుమార్ ధర్మ, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసు, దేవర వెంకటేశ్వర్లు, శేషయ్య, పైడయ్య, ప్రకాష్,బి ఎస్పీ నాయకులు మార్క్ తదితర వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసిన జగన్: ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య.

చీరాల, ఆగష్టు 5( లక్ష్యం న్యూస్): ప్రజా సంక్షేమాన్ని విస్మరించి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని, సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమము వైపు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మంగళవారం కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మండలం సాల్మన్ సెంటర్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాల్గొని మాట్లాడారు.తొలుత గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.నూతనంగా 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ఎమ్మెల్యే ప్రారంభము చేశారు.

శ్రీనిధి ద్వారా నాలుగు గ్రూపులకు రూ 19 లక్షలు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు కోసం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామన్నారు.

ఆగస్టు 7 నుండి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామని, అంతేగాక చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామన్నారు.ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.



గత వైసిపి పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్ , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, వడగ రాజా, జాండ్రపేట పార్టీ నాయకులు సిద్ధిబుచ్చేశ్వరరావు, గొడుగుల గంగరాజు, ఎంపీడీవో బి.శివన్నారాయణ, ఏఈ , ఏపిఎం మధుసూదన రావు, ఇతర అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పోయిందా.? డోంట్ వర్రీ.. ఈ వ్యాపారంతో నెలకు రూ. 2 లక్షల వరకు గ్యారంటీ

## ఉద్యోగం పోయిందా.. డోంట్ వర్రీ.. మీకోసం ఓ బెస్ట్ బిజినెస్ ఐడియా మీ ముందుకు

ఉద్యోగం పోయిందా.? లేదా చేస్తున్న ఉద్యోగంతో విసుగొచ్చిందా.? ఈ మధ్యకాలంలో యువత 9 టూ 5 ఉద్యోగం మీద కంటే.. సొంతంగా స్టార్టప్ పెట్టుకోవడంపైనే ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే మీ కోసం ఓ బిజినెస్ ఐడియా తీసుకొచ్చాం. ఉద్యోగం పోయిందా.? లేదా చేస్తున్న ఉద్యోగంతో విసుగొచ్చిందా.? ఈ మధ్యకాలంలో యువత 9 టూ 5 ఉద్యోగం మీద కంటే.. సొంతంగా స్టార్టప్ పెట్టుకోవడంపైనే ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే మీ కోసం ఓ బిజినెస్ ఐడియా తీసుకొచ్చాం.కాలం ఏదైనా కూడా ఈ బిజినెస్ ది బెస్ట్ అని చెప్పొచ్చు. అలాగే ఈ వ్యాపారం ప్రతీ ఏడాది 20 శాతంపైగానే వృద్ధి చెందుతుంది. ఇంతకీ అదేంటని అనుకుంటున్నారా.? మినరల్ వాటర్ ప్లాంట్ అండీ.! మీరు చూస్తుంటే బిల్డింగ్ సొసైటీలు, అపార్ట్‌మెంట్లు.. లేదా రద్దీగా ఉండే పట్టణాలు, గ్రామాల్లో వీధికొక వాటర్ ప్లాంట్ పుట్టుకొస్తోంది. మీరు కూడా ఈ 25 లీటర్ల వాటర్ టిన్లు, లీటర్ వాటర్ బాటిళ్ల బిజినెస్ పెట్టి.. ప్రతీ నెలా లక్షలు సంపాదించవచ్చు. కాలం ఏదైనా కూడా ఈ బిజినెస్ ది బెస్ట్ అని చెప్పొచ్చు. అలాగే ఈ వ్యాపారం ప్రతీ ఏడాది 20 శాతంపైగానే వృద్ధి చెందుతుంది. ఇంతకీ అదేంటని అనుకుంటున్నారా.? మినరల్ వాటర్ ప్లాంట్ అండీ.! మీరు చూస్తుంటే బిల్డింగ్ సొసైటీలు, అపార్ట్‌మెంట్లు.. లేదా రద్దీగా ఉండే పట్టణాలు, గ్రామాల్లో వీధికొక వాటర్ ప్లాంట్ పుట్టుకొస్తోంది. మీరు కూడా ఈ 25 లీటర్ల వాటర్ టిన్లు, లీటర్ వాటర్ బాటిళ్ల బిజినెస్ పెట్టి.. ప్రతీ నెలా లక్షలు సంపాదించవచ్చు.ఈ వ్యాపారాన్ని స్టార్ట్ చేయాలనుకుంటే కచ్చితంగా కావాల్సింది స్థానిక అధికారుల నుంచి ఓ లైసెన్స్. అంతేకాదు పాన్ కార్డు నెంబర్, జీఎస్టీ నెంబర్ లాంటి డీటెయిల్స్ కూడా మీరు ఫిల్ చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభించడానికి మీరు ఆర్ఓ ఫిల్టర్‌లతో పాటు పలు మిషన్లు కొనాల్సి ఉంటుంది. వీటి కంటే ముందు మీ దగ్గర ఓ 1500 చదరపు గజాలా స్థలం ఉండాలి. మీ ఇంటిలోని ఖాళీ స్థలం ఉన్నా.. దీనిలోని వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయవచ్చు.

ఈ వ్యాపారాన్ని స్టార్ట్ చేయాలనుకుంటే కచ్చితంగా



కావాల్సింది స్థానిక అధికారుల నుంచి ఓ లైసెన్స్. అంతేకాదు పాన్ కార్డు నెంబర్, జీఎస్టీ నెంబర్ లాంటి డీటయిల్స్ కూడా మీరు ఫిల్ చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభించడానికి మీరు ఆర్ఓ ఫిల్టర్‌లతో పాటు పలు మిషన్లు కొనాల్సి ఉంటుంది. వీటి కంటే ముందు మీ దగ్గర ఓ 1500 చదరపు గజాలా స్థలం ఉండాలి. మీ ఇంటిలోని ఖాళీ స్థలం ఉన్నా.. దీనిలోని వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయవచ్చు.ఇక పైన పేర్కొన్న ఫిల్టర్స్, లైసెన్స్.. మిగిలినవి చేయడానికి రూ. 3 లక్షల వరకు ఖర్చు పెట్టాల్సి ఉండగా.. వాటితో పాటు 25 లీటర్ల సామర్థ్యం ఉన్న 100 వాటర్ క్యాన్లు కూడా మీరు కొనుగోలు చేస్తే మంచిది. దీని కోసం ఓ రూ. 5 లక్షలు బిజినెస్ లోన్ కింద బ్యాంక్ నుంచి తీసుకోవచ్చు.

ఇక పైన పేర్కొన్న ఫిల్టర్స్, లైసెన్స్.. మిగిలినవి చేయడానికి రూ. 3 లక్షల వరకు ఖర్చు పెట్టాల్సి ఉండగా.. వాటితో పాటు 25 లీటర్ల సామర్థ్యం ఉన్న 100 వాటర్ క్యాన్లు కూడా మీరు కొనుగోలు చేస్తే మంచిది. దీని కోసం ఓ రూ. 5 లక్షలు బిజినెస్ లోన్ కింద బ్యాంక్ నుంచి తీసుకోవచ్చు.

ఇక బిజినెస్ లెక్కల విషయానికొస్తే.. ఓ మినరల్ వాటర్ బాటిల్ ధర రూ. 20, 25 లీటర్ క్యాన్ అయితే రూ. 10 నుంచి రూ. 15 తీసుకోవచ్చు. అలాగే ఒకవేళ మీరు టిన్ కూడా ఇవ్వాల్సి వస్తే క్యాన్ రూ. 300 నుంచి రూ. 350 వరకు అమ్ముతారు. ఇలా రోజుకు వాటర్ బాటిళ్లు, 25 లీటర్ల క్యాన్లు కలిపి వెయ్యి వరకు అమ్మితే.. రూ. 20 వేల ఆదాయం వస్తుంది. అలా నెలకు రూ. 6 లక్షల ఆదాయం మీ సొంతం. కరెంట్ బిల్లు, సర్వీసులు, ఇతరత్రా ఖర్చులకు రూ. రెండున్నర లక్షలు పోయినా.. సుమారు 3 లక్షల వరకు మీకు లాభం వస్తుంది.

ఇక బిజినెస్ లెక్కల విషయానికొస్తే.. ఓ మినరల్ వాటర్ బాటిల్ ధర రూ. 20, 25 లీటర్ క్యాన్ అయితే రూ. 10 నుంచి రూ. 15 తీసుకోవచ్చు. అలాగే ఒకవేళ మీరు టిన్ కూడా ఇవ్వాల్సి వస్తే క్యాన్ రూ. 300 నుంచి రూ. 350 వరకు అమ్ముతారు. ఇలా రోజుకు వాటర్ బాటిళ్లు, 25 లీటర్ల క్యాన్లు కలిపి వెయ్యి వరకు అమ్మితే.. రూ. 20 వేల ఆదాయం వస్తుంది. అలా నెలకు రూ. 6 లక్షల ఆదాయం మీ సొంతం. కరెంట్ బిల్లు, సర్వీసులు, ఇతరత్రా ఖర్చులకు రూ. రెండున్నర లక్షలు పోయినా.. సుమారు 3 లక్షల వరకు మీకు లాభం వస్తుంది.

## ప్రతి రోజు యూపీఐ పేమెంట్స్ చేస్తున్నారా..? మీకు ట్యాక్స్ నోటీసు రావచ్చు.. ఎందుకంటే..?

డిజిటల్ చెల్లింపులు రోజువారీగా సర్వసాధారణం. కానీ చిన్న లావాదేవీలు ఒక ఏడాదిలో లక్షలు కావచ్చు. ఆదాయపు పన్ను శాఖ అటువంటి వాటిపై నిఘా ఉంచుతుంది. ఈ ఆదాయం పన్ను పరిమితిని దాటితే.. %ఐ=%లో చూపించాల్సిందే. నిజాయితీగా చెబితే ఎటువంటి సమస్యలు రావుడిజిటల్ యుగంలో ఎక్కడ చూసిన డిజిటల్ చెల్లింపులే. టీ షాపు నుంచి షాపింగ్‌ల వరకు అంతటా యూపీఐ పేమెంట్సే. ఇవి మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారింది. డైలీ ఎన్నో లావాదేవీలు చేస్తుంటాము. ఇప్పటివరకు యూపీఐకి ఎటువంటి ఛార్జీలు లేవు. దీంతో విరివిగా వీటిని ఉపయోగిస్తున్నారు. కానీ మీరు చేస్తే ప్రతీది లెక్కలోకి వస్తుందనేది మర్చిపోవద్దు. ఉదాహరణకు.. మీరు గూగుల్ పే ద్వారా ప్రతిరోజూ ఎవరికైనా రూ.400 పంపితే.. అది నెలలో రూ.12,000 అవుతుంది. ఒక ఏడాదిలో ఈ సంఖ్య రూ.1 లక్ష కంటే ఎక్కువ అవుతుంది. ఇప్పుడు ఈ డబ్బు ఏదైనా సేవ లేదా పనికి బదులుగా ఇస్తుంటే దీనిని ఆదాయంగా చూసే అవకాశాలు ఉన్నాయి. అలాంటి సందర్భంలో దానిని %ఐ=%లో చూపించాల్సి ఉంటుంది.ఆదాయ పన్ను శాఖ పెద్ద లావాదేవీలపై మాత్రమే కాకుండా లావాదేవీల నమూనాపై కూడా నిఘా ఉంచుతుంది. ఒక వ్యక్తి పదేపదే వేర్వేరు లేదా ఒకే ఖాతాకు స్థిర మొత్తాన్ని పంపితే లేదా స్వీకరిస్తే.. అది ఆదాయం లేదా సేవ సంబంధిత కార్యకలాపాలు జరుగుతున్నాయనడానికి సంకేతం కావచ్చు. అటువంటి పరిస్థితిలో డబ్బు ఎక్కడి నుండి వస్తుందో, ఏ ప్రయోజనం కోసం వస్తుందో అధికారులు చెక్ చేయవచ్చు. యూపీఐ డేటా.. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బ్యాంకుల ద్వారా ఆదాయపు పన్ను శాఖకు చేరుతుంది. ఈ డేటా ఏ ఖాతాలలో ఎలాంటి లావాదేవీలు జరుగుతున్నాయో చెప్పేస్తుంది

## డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన

## చీరాల శక్తి టీమ్ ఎస్ఐ హరిబాబు



చీరాల ఆగస్టు 5 ( లక్ష్యం న్యూస్)జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని శక్తి బృందాలు మంగళవారం పాఠశాల/కళాశాల విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2 టౌన్ ఇన్స్పెక్టర్, సబ్ డివిజన్ శక్తి బృందం కలిసి స్థానికంగా ఉన్న మోడ్రన్ హై స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి బృందం సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ప్రదర్శించారు. శక్తి యాప్ వినియోగం, ఉపయోగాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఇవ్ టీజింగ్, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు తదితర విషయాల గురించి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 2 టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలు, అవి వ్యక్తిగత జీవితాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తాయో వివరించారు. సమాజానికి ఎలా ప్రమాదకరంగా మారతాయో తెలిపారు. డ్రగ్ వ్యసనం నుండి ఎలా దూరంగా ఉండాలో విద్యార్థులకు వివరించారు. మంచి స్పర్శ %-% చెడు స్పర్శ గురించి, విద్యార్థులకు వ్యక్తిగత హద్దుల గురించి, నుచిత ప్రవర్తనను ఎలా గుర్తించాలో తెలిపారు. అవసరమైన సమయంలో ఎవరిచేత సహాయం పొందాలో కూడా వివరించారు. ఏదైన అనుకోని ఆపద ఎదురైనప్పుడు స్వతహాగా రక్షణ పొందేందుకు సెల్ఫ్ టెక్నిక్స్ ప్రదర్శించారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, రోడ్లపై యువతులపై జరిగే వ్యాఖ్యలు, చేష్టలు, అనుచిత ప్రవర్తనలను సహించవద్దని, అలాంటివి ఎదురైతే వెంటనే శక్తి బృందం లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 100/112 లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ మాట్లాడుతూ, మహిళల భద్రతకు శక్తి యాప్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్‌లోని %ఐూూ% బటన్‌ను నొక్కిన వెంటనే సంబంధిత పోలీసులు స్పందించి సహాయం అందిస్తారని తెలిపారు. అలాగే, శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 ద్వారా 24 గంటల పాటు మహిళలు, బాలికలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయవచ్చని వివరించారు. అంతేగాక, ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మహిళలు/పిల్లలపై వేధింపులు, లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన వెంటనే 100, 112 వంటి అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ నాటి కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, సబ్ డివిజన్ శక్తి బృందం సభ్యులు పాల్గొన్నారు.

## వామ్మో.. ఇక ఏం కొంటాం.. అందనంత ఎత్తుకు బంగారం ధరలు.. తాజాగా ఎంత పెరిగిందంటే..



బంగారం ధర తాజాగా.. లక్ష రెండు వేలు దాటింది. అయితే లక్ష దాటి చాలా రోజులైనా.. దాని రేటు అక్కడక్కడే తిరుగుతోంది. ఇప్పుడు పండగ సీజన్ వచ్చేసింది. వ్రతాలు, నోములు చాలా ఉంటాయి. ముఖ్యంగా మ్యారేజీల కాలం కావడంతో.. బంగారానికి డిమాండ్ కూడా అంతే రేంజ్‌లో ఉంటుంది

%బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవలే బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకుని పరుగులు పెడుతున్నాయి.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో రేట్లు భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.. తాజాగా మంగళవారం (ఆగస్టు 5) బంగారం ధర.. లక్షా రెండు వేలు దాటింది. అయితే లక్ష దాటి చాలా రోజులైనా.. దాని రేటు అక్కడక్కడే తిరుగుతోంది. ఇప్పుడు పండగ సీజన్ వచ్చేసింది. వ్రతాలు, నోములు చాలా ఉంటాయి. ముఖ్యంగా మ్యారేజీల కాలం కావడంతో.. బంగారానికి డిమాండ్ కూడా అంతే రేంజ్‌లో ఉంటుంది. దీంతో గోల్డ్ రేట్ మరింత ప్రియమవుతుందనే టాక్ నడుస్తోంది. ఇప్పుడే త్వరపడండి.. లేకుంటే రేటు పోటు తప్పదంటున్నారు ఎక్స్‌పర్ట్స్..

దేశియంగా మంగళవారం ఉదయం బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి..

24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 820 పెరిగి.. రూ.1,02,220కి చేరుకుంది.

22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి రూ.93,700 లకి చేరుకుంది..

ఇక వెండి కిలో ధర రూ.2000 లు పెరిగి రూ.1,15000 చేరుకుంది.

అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,02,220 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,700 ఉంది. కిలో వెండి ధర రూ.1,25,000 గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,02,220, 22 క్యారెట్ల ధర రూ.93,700 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,25,000 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,370, 22 క్యారెట్ల ధర రూ.93,850 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,15,000 లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,220, 22 క్యారెట్ల ధర రూ.93,700 ఉంది. వెండి ధర కిలో రూ.1,15,000 గా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,220 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,700 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,25,000 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,02,220, 22 క్యారెట్ల ధర రూ.93,700 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,15,000 లుగా ఉంది.

గమనిక, బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# ప్రజా సంతృప్తే కొలమానంగా

# అధికారులు పని చేయాలి



**పౌర సరఫరాల శాఖ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో ఆ శాఖ మంత్రి::: నాదెండ్ల మనోహర్**

**క్షేత్రస్థాయిలోని రేషన్ దుకాణాల వద్ద వివరాలతో కూడిన ఫ్లెక్సీలు, క్యూఆర్ కోడ్ లు పెట్టాలని ఆదేశాలు**

విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 05 : ప్రజల మన్ననలు పొందే రీతిలో పౌర సరఫరాల శాఖ ద్వారా మెరుగైన సేవలందించాలని, వారి సంతృప్తే కొలమానంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని చేయాలని ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అవగతం చేసుకొని నడుచుకోవాలని, సమన్వయం వహించాలని సూచించారు. మంగళవారం విశాఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో ఆయన వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీపం-2 పథకం అమలు, బియ్యం పంపిణీ, రేషన్ బియ్యం అక్రమ రవాణా, తూనికలు కొలతలు, ఆహార నాణ్యత తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా భారం అయినప్పటికీ ఎండీయూలను తొలగించి, రేషన్ దుకణాలను అందుబాటులోకి తీసుకొచ్చామని వాటి ద్వారా ప్రజలకు నాణ్యమైన సరకులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ దుకాణాల ద్వారా సరుకులు అందజేయాలని, 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందించాలని ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకే ఎం.డి.యు. వాహనాల విషయంలో సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లామని, దీని ఉద్దేశాన్ని అధికారులు అర్థం చేసుకొని పని చేయాలని హితవు పలికారు. దీపం పథకం ద్వారా ఫేజ్ -1లో కోటి మందికి లబ్ధి చేకూర్చామని, ఫేజ్ -2లో ఆ సంఖ్య 95 లక్షలుగా ఉందని, ఫేజ్ -3లో అన్ని రకాల సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా సమిష్టి కృషి చేద్దామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. గ్యాస్ సిలిండర్ సరఫరా చేసిన సమయంలో డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఈ పరిస్థితి మారాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. తప్పు చేసిన డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ నగదు జమకాని పక్షంలో అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆగస్టు 25వ తేదీన పండగ వాతావరణంలో స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తామని, దీనికి అందరూ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. రైతుల ప్రయోజనార్థం గత సీజన్లలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగులు చేశామని, రూ.12వేల కోట్లు చెల్లించామని మంత్రి గుర్తు చేశారు. స్థానికంగా పండే ధాన్యాన్ని మధ్యాహ్న భోజన పథకంలో వినియోగించేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించి ప్రపోజల్స్ పంపించాలని శ్రీకాకుళం, విజయనగరం జేసీలను ఆదేశించారు.

రేషన్ దుకాణాల వద్ద ఫ్లెక్సీలు, క్యూఆర్ కోడ్ లు పెట్టాలి

రేషన్ దుకాణాల వద్ద పూర్తి వివరాలతో కూడిన ఫ్లెక్సీలు పెట్టాలని, క్యూఆర్ కోడ్ సాయంతో వారి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. సరకుల వివరాలను పక్కాగా పొందుపరచాలని, నిర్ణీత తేదీలలో, సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏజెన్సీల ద్వారా అందే కమిషన్ తప్ప ప్రజల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు. డిజిటల్ పేమెంట్ విధానాలను ప్రోత్సహించాలని సూచించారు. వలసదారుల వివరాలను సేకరించాలని, దానికి అనుగుణంగా రేషన్ సరకుల పంపిణీలో చర్యలు తీసుకోవాలన్నారు. దీపం పథకం లబ్ధిదారుల సంఖ్య పెరిగేలా, రేషన్ దుకాణ నిర్వాహకుల ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను అవగతం చేసుకొని చర్యలు తీసుకోవాలని చెప్పారు. సన్న బియ్యం రాకముందు ఆయా పాఠశాలలు, ఎండీయూల వద్ద ఉన్న పాత బియ్యాన్ని వినియోగించరాదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నిఘా పెంచాలని ఆదేశించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ వివిధ అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

విశాఖపట్నం జేసీ కె. మయూర్ అశోక్, జీసీసీ ఎండీ కల్పనా కుమారి, అనకాపల్లి జేసీ ఎం. జాహ్నవి, విజయనగరం జేసీ సేతుమాధవన్, శ్రీకాకుళం జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, విశాఖ జిల్లా డీఎస్వో భాస్కరరావు, ఇతర జిల్లాల డీఎస్వోలు, డి.ఎం.లు, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు, బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్పీసీఎల్ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో చిరు వ్యాపారులకు తోపుడు, టిఫిన్ బండ్లు అందజేత



**ఇద్దరికి టిఫిన్ బళ్లు, నాలుగురికి తోపుడు బళ్లు అందజేసిన నాయకులు**

**చేయూతనందించిన మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

మంగళగిరి ఆగస్టు 05 ( లక్ష్యం న్యూస్)మంగళగిరి టౌన్: ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో చిరు వ్యాపారుల జీవన ఉపాధి కోసం మంగళగిరి పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం వద్ద మంగళవారం ఆరుగురికి టిఫిన్, తోపుడు బళ్లు పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన షేక్ గాలిబికి, 27వ వార్డుకు చెందిన జొన్నకూటి వెంకటరమణ, 4వ వార్డుకు చెందిన పామిశెట్టి కామేశ్వరరావు, 22వ వార్డుకు చెందిన రెడ్డి వరలక్ష్మికి తోపుడు బళు అందజేశారు. 30వ వార్డుకు చెందిన కన్నెబోయిన ప్రమీళ, నవులూరుకు చెందిన పళ్ళపాటి గోపాలరావు, టిఫిన్ బళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. అద్దె బండ్లు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని, తమకు బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా టిఫిన్, తోపుడు బళ్లను అందజేయించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ గత ఆరేళ్లుగా ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రకాల ఉపాధి కోసం మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ అందించిన తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్లు, కూరగాయల బండ్లు ఆయా కుటుంబాల జీవనోపాధికి ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు జలధార వాటర్ ట్యాంకర్లు, వైద్యసేవలకు ఆరోగ్యరథాలు, ఆకలి తీర్చేందుకు అన్నాక్యాంటీన్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు, చిరువ్యాపారులకు తోపుడుబళ్లు, చేనేతలకు రాట్నాలు, స్వర్ణకారులకు పనిముట్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు, పాదచారులు సేదదీరేందుకు సిమెంటు బల్లలు ఇలాంటి 27సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ అన్ని సామాజికవర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు మాజేటి వేణుగోపాలకృష్ణ షష్టి, వంగర హనుమాన్, రుద్రు కోటేశ్వరరావు, బైరబోయిన శ్రీనివాసరావు, నల్ల గోర్ల శివరామకృష్ణ, బాపనపల్లి వాసు, బలబద్రపు రమేష్, సింహాద్రి బేబీ రాణి, పిల్లెల్ల నాగరాజు, సరమేకల, గంగాధర్ దొడ్డి ఈశ్వరరావు, చంద్రగిరి పేరయ్య, పిల్లెల గంగాధర్, చప్పిడి సురేంద్ర శంకర్, తోటా శ్రీనుబాబు, కొత్త శ్రీనివాసరావు, కొల్లి వెంకట్రావు, రుద్రు శ్రీనివాసరావు, వెంకట్రావు, తోట సాంబ తదితరులు పాల్గొన్నారు.

## 'డిజిటల్ మంగళగిరి' లక్ష్యంతో పనిచేయాలి

**అందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తాం**

**రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

**'మన మంగళగిరి' డిజిటల్ యాప్ ఆవిష్కరణ**




మంగళగిరి ఆగస్టు 05 ( లక్ష్యం న్యూస్)మంగళగిరి నియోజకవర్గాన్ని భవిష్యత్తులో డిజిటల్ మంగళగిరిగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగాలని రాష్ట్ర విద్య, ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రివర్యులు నారా లోకేష్ సూచించారు. హాఫ్ బ్రెయిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో మన మంగళగిరి టీం, మంగళగిరి టీవీ ఆధ్వర్యంలో రూపొందించిన 'మన మంగళగిరి' యాప్‌ను మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాప్ పనితీరు, యాప్ ద్వారా ప్రజలకు అందే సేవలను గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి ప్రజలకు అవసరమయ్యే వివిధ రకాల సర్వీసులను గురించి మంత్రి లోకేష్ యాప్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ యాప్‌ను సులభతరంగా వినియోగించేలా మార్పులు చేయాలని, ముఖ్యంగా మంగళగిరికి సంబంధించిన సమాచారం, పౌర సేవలు, ఇతర సర్వీసులను ప్రజలకు అందుబాటులో వుండేలా తీర్చిదిద్దాలని సూచించారు. డిజిటల్ మంగళగిరి లక్ష్యంతో పనిచేయాలని, అందుకు అవసరమైన తోడ్పాటును అందిస్తామని మంత్రి లోకేష్ తెలియజేశారు. యాప్‌ను రూపొందించిన టీం సభ్యులను ఆయన అభినందించారు.

మన మంగళగిరి యాప్ వ్యవస్థాపకులు బన్నీ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ ఎంతో ప్రగతి సాధిస్తున్న మంగళగిరి ప్రాంతం కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను రూపొందించడం, ఈ యాప్‌ను మంత్రి లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషకరంగా వుందని చెప్పారు. మంగళగిరిలో పుట్టి పెరిగినందుకు ఈ ప్రాంతంపై వున్న మమకారంతో సమాచార రంగంలో స్థానిక ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశ్యంతో యాప్‌ను రూపొందించామని తెలిపారు. ఈ యాప్‌లో నిరంతర వార్తా విశేషాలతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ధ్రువీకరించబడిన సమాచారాన్ని ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే, మంగళగిరికి చెందిన ప్రముఖులు, పర్యాటక ప్రాంతాలు, డిజిటల్ మార్కెటింగ్, అత్యవసర సమయాల్లో రక్తదాతల వివరాలు, లోకల్ ఈవెంట్స్, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, లోకల్ డైరెక్టరీ, వ్యాపార సంస్థల ఆఫర్లు, చాట్ సిస్టమ్, ఫ్రెండ్స్ ఫీడ్, ఏరియా ఫీడ్, ఇతర అన్ని సేవలను జోడించి యాప్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తి, సూచనలతో యాప్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని బన్నీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన మంగళగిరి టీం సభ్యులు పాల్గొన్నారు.

## త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు

**సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**మంత్రివర్గ సమావేశం లో ప్రస్తావిస్తాము%ౌ%.పలువురు మంత్రులు**

**ఏపీయూడబ్ల్యూజే నాయకులకు మంత్రి హామీ**

విజయవాడ,ఆగస్టు 5:అతి త్వరలోనే రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ అంతా పూర్తయిందని, బుధవారం జరగబోయే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకొని కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అలాగే వివిధ ప్రాంతాలలో పలువురు మంత్రులు కూడా సమస్య లను సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు%ౌ% ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే జరిగింది. ఈ సందర్భంగా విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి పార్థసారథిని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరు శివ రాష్ట్ర నాయకులు ఏడుకొండలు పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ తమ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో పూర్తి సానుకూలతతో ఉందని, జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల దృక్పథంతో ఉన్నారని, సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బుధవారం జరగబోయే మంత్రివర్గ సమావేశంలో దీనికి సంబంధించి తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడేషన్లను ఇప్పటివరకు ఎన్డీఏ ప్రభుత్వం పొడిగిస్తూ వస్తుందని, ఇప్పటికైనా కొత్త అక్రిడేషన్ను మంజూరు చేయాలని మంత్రి పార్థసారథి దృష్టికి యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ,ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో యూనియన్ నాయకులు పేర్కొన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు%ౌ% అలాగే ఒంగోలు లో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ని, అద్దంకి లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను, పాలకొల్లు లో సాగునీటి పారుదల శాఖ మంత్రి రామానాయుడు , సచివాలయం లో కార్మిక శాఖ మంత్రి సుభాష్, రాజమండ్రి లో మంత్రి దుర్గేష్, విజయవాడ లో మంత్రి సత్యకుమార్ ను. ఇతర ఆయా జిల్లాలలో పలువురు ప్రజాప్రతినిధులు ను యూనియన్ నాయకులు కలిసి వినతి పత్రాలు ఇచ్చారు%ౌ% ఆ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి ఎన్డీఏ ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు. బుధవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో సమస్యలను సిఎం దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చారు.. ఇప్పటికీ అందిన సమాచారం మేరకు %ఖజూబఒఆ% పిలుపు మేరకు వందకు పైగా అసెంబ్లీ నియోజకవర్గాలలో జర్నలిస్టులు కార్యక్రమాలలో పాల్గొన్నారని %ఖజూబఒఆ% రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు తెలిపారు

## జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మంగళగిరి ఆగస్టు 05 ( లక్ష్యం న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 7 వ తేది మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద జరిగే జాతీయ చేనేత దినోత్సవకార్యక్రమంలో పాల్గొననున్నందున అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లును మంగళవారం జిల్లాకలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్, శాసనమండలి సభ్యులుపెందుర్తి వెంకటేశ్వరరావు, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసింహాతో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రయాణించే మార్గాలు,వీవర్ శాల సందర్శన, చేనేత కుటుంబాలతో సమావేశమయ్యే ప్రజా వేదిక వద్ద చేపట్టాల్సినఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులతో చర్చించి, సూచనలు అందించారు.కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నర్సింగరావు,మంగళగిరి తహశీల్దారు దినేష్ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మినగర్ లో నూతన హ్యాండ్ బోర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ ముమ్మన



పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 5 ::జీవీఎంసీ 95వ వార్డు వరలక్ష్మినగర్ లో విశాఖ నగరపాలక సంస్థ సాధారణ నిధులుతో నూతనముగా ఏర్పాటు చేసిన మంచినీరు హ్యాండ్ బోర్ ను మంగళవారం నాడు పెందుర్తి బిజెపి నాయకులు %ఆ% స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కుళాయిలు రాని సమయాలలో, కరెంటు లేని వేళలలో ప్రజలకు మంచినీళ్ళు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యని స్థానికులు చెప్పిన తరుణంలో ఈ ప్రాంతంలో హ్యాండ్ బోర్ ను ఏర్పాటు చేసామన్నారు,మంచి నీళ్ళ సమస్యను పరిష్కారించినందుకు కార్పొరేటర్ ముమ్మనకు కోలని వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,కార్యక్రమంలో కూటమి నాయకులు,బిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్,అప్పికొండ రాంబాబు,గంట్ల నరసింహమూర్తి,వర్మ,గోపాల్,కోన మోహన్,కొత్తపల్లి అప్పలరాజు,కంచిబోయిన వెంకట సంతోష్,భాగ్యలక్ష్మి,రామలక్ష్మి, ఛాయాదేవి,మరియు కోలని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు